విషయము నంబర్-14

రి.క.నం.5256/86, హెచ్1,

విషయము:- మెసర్సు నికుంటి సీ ఫుడ్స్ (లి), విశాఖ వారు ఫ్రీజింగు మరియు ఐస్ ప్లాంట్ మరియు మత్స్య పరిశ్రమ అభివృద్ధి, పరదేశంలో స్థాపించుటకు అనుమతికోరి యుండిరి - గురించి.

- - - - - -

పరదేశిపాలెం, సర్వే నం., మెసర్సు నికుంటి సీఫుడ్స్ (లి) విశాఖవారు పరదేశపాలెం పరిధిలో గల మారికవలస గ్రామములో గల సర్వే నం 161/1 భాగము లో ఫ్రీజింగు మరియు ఐస్ ప్లాంట్ మరియు మత్స్య పరిశ్రమ అభివృద్ధి చేయు పరిశ్రమము స్థాపించుటకై దాఖలు చేసిన దరఖాస్తును పంపి యుండిరి.

మెసర్సు నికుంటి సీఫుడ్స్, వారు రూ.4,873/- లు డవలప్మెంటు ఛార్జెస్ క్రింద ఈ కార్యాలయము రసీదు నం.22113/222, తే 29-12-86 దీన చెల్లించి యుండిరి. పై స్థలము 30' గ్రామ కంఠానికి దగ్గరలో నున్నది. పై గ్రామమునకు భూ అధిగ్రహణ నోటిఫికేషను జారీ చేసియుండలేదు. కాని కార్యదర్శి ఆఫీసు నోటు ప్రకారము పై గ్రామములో గల భూములును 3వ దశ భూ అధిగ్రహణ చేయు ఎంచెనని తెలిపి యుండిరి. భూ అధిగ్రహణ ఇంకా చేయు వలసి యున్నది. నగరాభివృద్ధి సంస్థ ఇదివరకే వంశీ బిస్కెట్సు ఇండస్ట్రియల్ యూనిట్‌నకు ఆమోదము తెలిపి యున్నది. ఈ ఇండస్ట్రీ దగ్గరలో మరియొక అల్యూమినియం ఇండస్ట్రీ కూడా ఉన్నది. అందువలన ఈ జోనును మాస్టర్ ప్లానులో జనరల్ ఇండస్ట్రియల్ జోన్‌గా ప్రతిపాదన చేయ వచ్చును. పై ప్రతిపాదించిన ఇండస్ట్రీ వారు, ఇండస్ట్రియల్ జోను నిబంధనలు ప్రకారము కావలసిన సెట్ బేక్సును గమనించి యున్నారు.

పైన తెలిపిన విషయమును బట్టి మెసర్సు నికుంటి సీఫుడ్స్ (లి) వారు 168 హెచ్.పి. గల ఇండస్ట్రియల్ యూనిట్ క్రింద ఫ్రీజింగు, ఐస్ ప్లాంట్‌ను స్థాపించుటకు డవలప్మెంటు కాస్టు చెల్లించు షరతుపై, అనుమతి తెలియ పరచవలెనని కోరడమైనది.

పరదేశి పాలెంలో ఇండస్ట్రియల్ ఏరియాను ప్రతిపాదించు, ప్రతిపాదిత ప్లానును, అభివృద్ధి క్రమ బద్ధీకరణ సమితి ముందు ఉంచడ మైనది.

పై విషయమును అభివృద్ధి క్రమ బద్ధీకరణ సమితి/నగరాభివృద్ధి సంస్థ ముకు తెలియ పరచుచూ, నిర్ణయముకై పంపడ మైనది.

14

14. పరదేశిపాలెంలో మెసర్సు నికుంటి సీ ఫుడ్స్ లిమిటెడ్ వారి ఫ్రీజింగ్-కమ్-ఐసు ప్లాంటును డవలప్మెంటు ఛార్జీలు చెల్లించు నిబంధనపై ఆమోదించుచూ తీర్మానించడమైనది.

అధ్యక్షులు.